
హస్తామలక స్తోత్రము-6

శ్లో॥ యథా దర్పణాభావ ఆభాసహానౌ
ముఖం విద్యతే కల్పనా హీన మేకం।
తథా ధీవియోగే నిరాభాసకో యః
స నిత్యోపలబ్ధి స్వరూపోఽహ మాత్మా॥

తా॥ అద్దము లేనిచో ప్రతిబింబ కల్పనయే వుండదు. అపుడు ముఖమొక్కటియే వెలయుచుండును. అట్లే బుద్ధి విలీనమైనచో ఆత్మ ఒకటియే శేషించియుండును. అట్టి నిత్యప్రాప్తమగు ఆత్మస్వరూపమే నేను అయియున్నాను.

వ్యాఖ్య:- అద్దమునునది వున్నపుడే ప్రతిబింబమునునది ఏర్పడును. అద్దమే లేనిచో ఇక ప్రతిబింబమెచట వుండును? అపుడు ముఖమొక్కటియే మిగిలియుండును. అట్లే బుద్ధి యున్నపుడు దానిద్వారా దృశ్యప్రపంచము, వ్యవహారము సంభవించుచుండును. బుద్ధి విలీనమైనపుడు నిత్యబోధ స్వరూపమగు ఆత్మ ఒక్కటియే మిగిలియుండును. అట్టి సచ్చిదానంద ఆత్మయే తాననియు, తాను దేహాదులు కాననియు హస్తామలకుడు తన అనుభవమును గురుదేవుడగు శ్రీ శంకర భగవత్పాదులకు తెలుపుచున్నాడు. ప్రతిజీవియు అట్టి ఆత్మయే కాని దేహాదులు కాదు. అట్టి మహోన్నతమగు అనుభూతిని బడయుటయే జన్మసార్థకత.



సంపుటము : 25 ఏప్రిల్ 1993 సంచిక 4

సంపాదకవర్గము

గౌరవ సంపాదకులు :

డా॥ రావుల సూర్యనారాయణమూర్తి M A ,D.Litt శ్రీ సముద్రాల లక్ష్మణయ్య M. A.

సంపాదకులు : బి. ఈశ్వర్

సహాయ సంపాదకులు : బోధచైతన్య, M.A. ఓంప్రకాశ్ B.Sc.

సంవత్సర చందా : రూ. 30/-లు

పంపవలసిన అడ్రసు : మేనేజరు, వేదాంతభేరి కార్యాలయము
అనిల్ బిల్డింగ్స్, సూర్యారావుపేట
పి.బి.నెం.323, విజయవాడ-520 002
ఫోన్స్ : 61862, 64017, 72433
Telex 0475 362 ANIL Fax : 0866-63017

శాశ్వత చందా : రూ. 300/-లు.

పంపవలసిన అడ్రసు 'వేదాంతభేరి శాశ్వతనిధి'
శ్రీ శుకబ్రహ్మాశ్రమము, శ్రీ శుకబ్రహ్మాశ్రమము
పోస్టు, శ్రీకాళహస్తి-517 640
ఫోన్స్: 2239,2543 STD Code 085 78

చందాదారులు ఉత్తర ప్రత్యుత్తరములలో తమ చందా నంబరు తప్పక ఉదహరించవలెను. చందా నంబరు మీకు పోస్టులో వచ్చు 'వేదాంతభేరి' కవరుపైయుండును.

అనుష్ఠాన వేదాంతమును బోధించు ఆధ్యాత్మిక మాసపత్రిక

దూరదృష్టి	5	శ్రీ విద్యాప్రకాశానందగిరిస్వాములవారు
అందరికీ ఆనందం పంచు	10	శ్రీ వెలుదండ పూరి బాలస్వామి గుప్తగారు
ధర్మం శరణం గచ్ఛామి	11	శ్రీ బోధచైతన్య గారు
రామాయణప్రభ	16	శ్రీ పోలేపెద్ది రాధాకృష్ణమూర్తి గారు
ఆరోగ్యసాధన	21	ఓంప్రకాశ్
గోవులు–గోపాలుడు	27	ఈశ్వర్
ప్రశ్నోత్తర వేదిక	28	డా॥ ఎస్.బి. రఘునాథాచార్యులు గారు
క్రోధమొక కూపము	30	శ్రీ శీమకుర్తి వెంకటరమణమ్మ గారు

ప్రార్థన–3, వివేకానంద శంఖారావము–4, గీతావాహిని–13, నామసంకీర్తన–15, వసిష్ఠవాణి–17, వీరిని గురించి తెలుసుకోండి–19, ఆధ్యాత్మిక కథలు–22, ఆత్మానుసంధానము–24, సద్గురు సుభాషితములు–25, పరమార్థ సూక్తులు–29, సృష్టిలోని వింతలు–విశేషాలు–33, మహాత్ముల ప్రబోధము–34, త్రినేత్ర వైద్యాలయము–భక్తకన్నప్ప ఉచితకంటి ఆస్పత్రి ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రిక–36, వార్తలు–40.

: ముఖచిత్రము :

'అహింసా పరమో ధర్మః' అనే
మహావాక్యాన్ని ప్రబోధించిన విశ్వశాంతి ప్రదాత!
శ్రీ మన్నారాయణుని అవతారమూర్తి!
బుద్ధదేవా! శరణు. శరణు.

దైవ ప్రార్థన

(నరసింహావతారము–4)

ఉరోదారసంరమ్భిణా యేన దైత్యో
రమావిభ్రమే భఙ్గురాగ్రైర్నఖాగ్రైః
హతో భక్తవాత్సల్యజాతేన దారో
రఘౌఘం సదా వః స హింస్యాన్నృసింహః

స్తంభమునుండి వెలువడి తన గోళ్ళతో రాక్షసుడగు హిరణ్యకశిపుని వక్షఃస్థలమును చీల్చివేసి వధించినట్టి భక్త వత్సలుడును, లక్ష్మీకాంతుడునగు నృసింహమూర్తి జనుల పాపజాలమును పోగొట్టుగాక! అట్టి నరసింహావతారమూర్తి యగు భగవంతునకు నమస్కారము.

ఓం

Fly from evil, terror and misery they will follow you. Face them, they will flee.

చెడ్డతనము, భయము, ఆపత్తులు– వీనిని జూచి భయపడి పారిపోతివా, అవి నీవెంట పడును. వానిని ధైర్యముతో ఎదుర్కొంటివా అవి పారిపోవును.

వివేకానంద శంఖారావము


Power comes to him who observes unbroken Brahmacharya for a period of twelve years, with the sole object of realising God. I have practised that kind of Brahmacharya myself and so a screen has been removed, as it were in my brain. For that reason, I need not any more thinkover or prepare myself any lectures on such a subtle subject as philosophy.

కేవలము భగవత్సాక్షాత్కారము కొఱకే ఎవడు బ్రహ్మచర్యమును అవిచ్ఛిన్నముగ పండ్రెండు సంవత్సరములు పరిపాలించునో, అట్టివానికి మహత్తర శక్తి చేకూరును. ఆ ప్రకారమగు బ్రహ్మచర్యమును నేను పరిపాలించితిని. దానివలన నా మనస్సు నుండి ఒక తెర వైదొలగిపోయినది. అందువలననే మహా సూక్ష్మమగు తత్త్వశాస్త్రముపై నేను గావించు ప్రసంగముల నిమిత్తము నేను ముందుగా తయారు చేసికొనుటగాని, ఆలోచించుటగాని వుండదు

OO

వేదాంతభేరి

వేదాంత భేరి



ప్రేషి

శ్రీ విద్యాప్రకాశానందగిరిస్వాములవారు



పూర్వకాలమున శుద్ధోదన మహారాజు తన కుమారుడగు బుద్ధదేవుడు సన్న్యసించి భిక్షాటనమొనర్చుచు గ్రామగ్రామములందును సంచరించుచున్నాడని విని, చాలా దుఃఖించి ఈ క్రింది సందేశమాతనికి ఒకానొక వార్తాహరుని ద్వారా పంపెను.

'నాయనా! నీవు మహారాజుల కుటుంబమునందు జన్మించితివి. రాజ్యపాలన నీ జన్మహక్కు. భోగైశ్వర్యములు నీ వంతు. నా తండ్రి రాజాధిరాజు, నా తాత మహారాజు, నేనును రారాజును. ఇక నాకు పుట్టిన నీవును రాజువే కాని మరియొకడవెట్లగుదువు? బాగుగ యోచించుకొనుము. బిచ్చగానివలె తిరుగుచు దౌర్భాగ్య జీవితము గడపకుము. వెంటనే తిరిగి రమ్ము. నీ జన్మహక్కగు సామ్రాజ్యాధిపత్యమును స్వీకరింపుము'–

తండ్రి యాదేశమును విని బుద్ధదేవుడు తీవ్రముగ యోచించి యా వార్తాహరుని ద్వారా మరల ఈ క్రింది సందేశమును జనకునకు పంపివైచెను. బుద్ధుని మహత్తరమగు యా దివ్యసందేశము ముముక్షువులెల్లర

కును వెలుగును ప్రసాదించునది కావున దానిని తప్పక గమనించవలసి యున్నది.

"తండ్రీ! నీవు మహారాజువు నిజమే. పూర్వజన్మలోకూడా నీవు మహారాజువే. అంతకు పూర్వజన్మలో కూడా మహారాజువే. నేనో నా పూర్వ జన్మలో సన్న్యాసిని. అంతకు పూర్వజన్మలో సన్న్యాసిని. ఇపుడును సన్న్యాసినైతిని. నీది మహారాజుపరంపర. నాది సన్న్యాసి పరంపర. ఎవరి దారి వారిదే. ఏదియో కాకతాళీయముగ లేక ఋణానుబంధముచే ఈ జన్మ యందు మనమిర్వురము కలసికొంటిమి. ఈ కలయిక మరల ఎక్కువ కాలం యుండదు. మరణానంతరము నీ దారి నీదే. నా దారి నాదే. ఒక నదీ ప్రవాహమున అనేకములగు పుల్లలు, చెత్త చెదారము కొట్టుకొని పోవు చుండును. ఒక్కక్షణకాలమున ఏవియో రెండు పుల్లలు కలిసికొని మరల తరంగముల తాకిడికి వెంటనే విడిపోవును.

[illegible]

సంసారమున జీవులయొక్క స్థితియు అట్టి ప్రవాహస్థకాష్ఠముల వగిదియేయుండును. పూర్వజన్మములందు ఎక్కడెక్కడ నున్నవారో వచ్చి కుటుంబమునందు జేరి కొంతకాలము జగన్నాటకమాడి ఎవరి దారిని వారు చక్కా పోవుదురు. కావున విజ్ఞులగువారు ఇట్టి సంయోగ వియోగములను గూర్చి దుఃఖింపరాదు.

పైపెచ్చు నీ మహారాజత్వమునకు ఏ కాలమందును భంగము కలుగ లేదు. నీ రాజపరంపర తెగకుండగనే వచ్చుచున్నది. అట్టిచో నా సన్న్యాసి పరంపర ఏల తెగవలెను? పోనీ, నాపై మక్కువచే నన్నుచటికి ఆహ్వానము చేయుచున్నావేమో, మంచిది. అట్లే వచ్చెదను కాని—

"న భవేన్మరణాయ జీవితం మే
విహరేత్ స్వాస్థ్యమిదంచమే నరోగః

"తండ్రీ! నాకు మరణము ఎన్నడును కలుగకుండ చేయవలెను. అట్లు నీవు చేయగలవా? చేయగల శక్తి నీకు వుండిననే నన్నాహ్వానింపుము. పోనీ, నాకు రోగమెన్నడును జీవితములో సంభవింపకుండ చేయగలవా? అట్లు చేయగల స్తోమత నీకుండిననే నన్ను పిలువుము. పోనీ, నాకు ముసలితనము రాకుండ చేయగలవా? అట్టి అలౌకికశక్తి నీకున్నదా? ఉండినచో నేను వచ్చుటకు ఏ ఆక్షేపణయులేదు. పోనీ, నాకు విపత్తు లే కాలమునందును సంభవింపక ఎల్లప్పుడు సదా సర్వకాలములందును సంపదలయందే మునింగి యుండులాగున చేయగల ధీమా నీకున్నదా? ఈ నా ప్రశ్నలకు ముందుగా జవాబిమ్ము. తదుపరి నా రాక విషయమై ఆలోచించెదను".

ఈ వాక్యములను బుద్ధదేవుడు వార్తాహరుని ద్వారా తన తండ్రియగు శుద్ధోదనునకు తెలిపెను. తనయుని విజ్ఞానభరితములగు అమృత వాక్యములను విని శుద్ధోదనుడు నిరుత్తరుడై తన యాలోచనను విరమించుకొనెను.

శుద్ధోదనుడు భవిష్యత్కాలమును గూర్చి విచారించలేదు. దూర దృష్టితో వ్యవహరించలేదు. మృత్యువు అనునది ఒకటి యున్నదని పూర్తిగ మరచిపోయెను. రోగము, వార్ధక్యము, విపత్తులు వీనినిగూడ మరచి పోయెను. బుద్ధదేవుడు దూరదృష్టిగల్గి, భవిష్యత్కాలమును సంస్మరించి, రాబోవు మహావిపత్కర పరిస్థితులను తండ్రికి జ్ఞాపకము చేసెను.

'మృత్యువనునది జీవితములో అతిముఖ్యమైన సంఘటన. తానెట్లు మరణించవలెనో ఆలోచించుటకు మనుజునకు బోలెడు సమయము కలదు' అని యొక మహనీయుడు నుడివియున్నాడు. కావున విజ్ఞుడగు వాడు తన జీవితకాలముననే మరణమును గూర్చి యోచించి, మరణ రహితమగు అమృత పదవికి మార్గమును వెదకవలెను. భీష్ముడు, ద్రోణుడు

మున్నగువారు జీవించియుండగనే శ్రీకృష్ణపరమాత్మ అమాంతముగ భవిష్యత్కాలములోనికి దూకి వారి మృతదేహములను విశ్వరూపమున అర్జునునకు జూపెను. శ్రీకృష్ణమూర్తివలెనే ఈ ప్రకారముగ వర్తమానమున భావికాల చిత్రమును చూడగల, లేక కనీసము ఊహించగల మానవులెవ్వరైన కలరా? ఉన్నచో వారు ధన్యులు. మోక్షము యొక్క కీలకము వారికి లభించినదేయగును.

జనులు ప్రాపంచిక విషయభోగలాలసులై అహర్నిశములు వాని వెంటనే పరుగులిడుచుండుటకు హేతువేమి? ఏమియో మునిగిపోయినట్లు రోజంతయు ఊపిరితిరుగకుండ లౌకిక కార్యకలాపములందు నిమగ్నులైయుండుటకు కారణమేమి? దైవమును విస్మరించుటకు, పాప కార్యములను చేయుటకు నిమిత్తమేమి? శబ్దస్పర్శాది విషయములు వారికి ఆనందముగ తోచుటకు కారణమేమి? ముందు జరుగబోవుదానిని మరచుటయే కారణము., మరణమును ఉపేక్షించుటయే కారణము.

'స్వాదస్తే తావదైవైతే భావా జగతి ధీమతే
యావత్స్మృతిపథం యాతి న వినాశకురాక్షసః.'

(యోగవాసిష్ఠము)

"వినాశము, మృత్యువు అను దుష్టరాక్షసుడు జ్ఞాపకము రానంత వరకే ఈ ప్రపంచమునందలి పదార్థములు, భోగములు అన్నియు రుచించును. అది జ్ఞాపకమునకు వచ్చెనా, ఇవి అన్నియు చప్పబడిపోవును" అని వసిష్ఠులు శ్రీరామచంద్రులకు బోధించిరి.

శ్లో॥ యది జన్మజరామరణం నభవేత్
యది చేష్టవియోగభయం నభవేత్
యది సర్వమనిత్య మిదం నభవేత్
ఇహ జన్మని కస్య రతిర్నభవేత్.

'జన్మ దుఃఖము, వార్ధక్య మరణ బాధలు లేనిచో, ఇష్టపదార్థ

ములయొక్క వియోగము సంభవింపనిచో ఈ సమస్త ప్రపంచము అనిత్యము కాకుండినచో, ఇక ఈ జన్మమందు (ఈ సంసారమునందు) ఎవనికి ప్రీతియుండదు- అని మహనీయులు పల్కుచున్నారు. నిజమే! పైన జెప్పిన దోషములు లేనిచో ఇక మోక్షమునకై జనులు ప్రయత్నింప వలసిన పనియే లేదు. ముక్తి సర్వులకును ఈ దృశ్యపదార్థములందే దొరకి యుండెడిది. కాని అట్లులేదు. ఏది పుట్టినదో అది గిట్టుచున్నది. వికారములకు లోనగుచున్నది.

కావుననే దృశ్యవస్తువుల యెడల విరక్తి కల్గి విజ్ఞానవంతులు నిర్వికారమై, జననమరణరహితమైనట్టి ఆత్మవస్తువు కొరకు అన్వేషించు చున్నారు. పాంచభౌతికమగు ఈ శరీరము ఎల్లప్పుడును నవయౌవన శ్రీని నోచుకొనలేదనియు, కొంత కాలమునకు శిథిలమై కృంగి కృశించిపోగల దనియు, మరికొంతకాలమునకు రూపమే లేకుండ తొలగిపోగలదనియు (మృత్యుగ్రస్తమైపోవుననియు) ఎంచి జనులు దూరదృష్టిగలిగి, ఇప్పటి నుండియే దైవసాక్షాత్కారము కొరకు అహర్నిశములు పాటుపడుచు, జీవితములను సార్థకము చేసికొందురుగాక!

OO

DIVINE INSURANCE COMPANY

Insure Your life with God. You need not pay any premium. Give Him only Your heart. You will acquire the illimitable treasure of Bliss.

నీ జీవితమును దైవముతో ఇన్స్యూరు చేయుము. నీవు ప్రీమియమేదియు చెల్లించనక్కరలేదు. నీ హృదయమును మాత్రము సమర్పింపుము. అత్తఱి బ్రహ్మానందరూప అపరి మిత ఐశ్వర్యము నీ పాలిట వచ్చిపడును.

శ్రీ వెలుదండ పూరి బాలస్వామి గుప్త గారు (కల్వకుర్తి)

ఆగిపోవలదు

ఆ హిమాద్రులు అడ్డంగా నిలిచినా-
వెనుకంజ వేయకు,
పెనుతుపానుల తాకిడులు కలిగినా.
సాగిపొమ్మ ముందుకు-
అనవరతం అవరోధం నిన్ను బాధించినా-
ధర్మ రథం నీది,
సత్యాహింసలు దాని అశ్వాలు
విశ్వాసమనే కరంతో
జ్ఞానజ్యోతిని ధరించావు
అందరి హృదయాల్లో వెలిగించు
అఖండ ప్రజ్వలిత జ్ఞానదివ్వెలను
వేదపురుషులను గన్నదీ భారతాంబ
వేదనపడుతోంది- నేడు
రామబంటువై సాగిపో-
రామజ్యోతిగా వెలిగిపో-
అంతా రామమయంగా
జగమంతా కృష్ణమయంగా
అందరికీ ఆనందం పంచు!

Truth is my God, Universe is my Country.

సత్యమే నా దైవము, విశ్వమే నా దేశము

ఆనందశ్రేష్ఠి కథ

శ్రావస్తి నగరంలో ఆనందశ్రేష్ఠి అనే మహాధనికుడుండేవాడు. 80 కోట్ల ఆస్తిపరుడైనా చాలా పిసినారి. ఈ పిసినారితనాన్ని సహించలేక అతని కుమారుడు మూలాశ్రీ "నాన్నా, ఇంత పెట్టుకొని కూడా ఈ పిసినారితనం ఎందుకు?" అని తప్పుపట్టాడు.

"మనకున్నది ఎక్కువేమీ కాదు. దానధర్మాలు చేస్తే కర్పూరంలా కరిగిపోతుంది. ఉన్నదాన్ని పెంచుకొంటూనే వుండాలి తప్ప తగ్గించుకోరాదు" అని తన సిద్ధాంతాన్ని ఆనందశ్రేష్ఠి వినిపించాడు. కుమారుడు ఆస్తిని దుబారా చేస్తాడనే సందేహంతో అతనికి తెలియకుండా ఐదు బిందెల బంగారాన్ని ఒక మూల పూడ్చిపెట్టాడు.

ఆనందశ్రేష్ఠి చనిపోయాక ఒక బిచ్చగాళ్ళ ముఠాలో వున్న స్త్రీ గర్భంలో ప్రవేశించాడు. ఆ స్త్రీ గర్భం ధరించిన రోజునుండి ఆ ముఠాకు ఆదాయం పడిపోయింది. అకస్మాత్తుగా ఆదాయం పడిపోవడంతో ఆ ముఠా నాయకులకు అనుమానం వచ్చి "మన మధ్యలో ఎవడో పరమ దౌర్భాగ్యుడున్నాడు. కనుక్కోవాలి" అని ముఠాను విభజనచేసి బిచ్చమెత్తడానికి పంపి పరీక్ష చేశారు. ఈ పరీక్షలవల్ల చివరికి దౌర్భాగ్యానికి కారణం ఆ గర్భిణీ స్త్రీ అని తేలిపోయి ఆమెను ముఠానుండి వెళ్లగొట్టారు.

ఆమె శ్రావస్తిలో బిచ్చమెత్తుకుంటూ జీవనం సాగించింది. ఆమె ఒక సత్యాన్ని అనుభవం ద్వారా తెలుసుకొన్నది. పరమ అనాకారుడైన తన కొడుకును తీసుకొని పోతే చిల్లిగవ్వకూడా దొరకదు. ఒంటరిగా పోతే చాలినంత లభిస్తుంది. కనుక ఆ అనాకారుణ్ణి ఎక్కడో ఒకచోట వదలిపెట్టి ఒంటరిగానే బిచ్చమెత్తడానికి పోయేది.

ఆ పిల్లవాడు కొంత ఎదిగాక మెల్లిగా అతనికి పూర్వజన్మస్మృతి కలగడం మొదలయ్యింది. ఒకనాడు ఆ అనాకారుడు శ్రావస్తిలో తన పూర్వజన్మకు చెందిన ఇంటిని గుర్తించి లోపలికి వెళ్ళాడు. అక్కడున్నవాళ్ళందరూ ఇతణ్ణి చూసి వింత పురుగును చూసి బెదిరినట్లుగా బెదిరినారు. "ఇది నా ఇల్లు" అని అతను అరుస్తున్నా పట్టించుకోకుండా అతణ్ణి బైటకు నెట్టివేశారు

అప్పుడు ఆ దారిన పోతున్న బుద్ధుడు విషయమంతా గ్రహించి మూలాశ్రీని పిలిచి "ఇతడు నీ తండ్రి ఆనందశ్రేష్ఠి" అన్నాడు.

బుద్ధుడి మాటలను పరమ ప్రమాణంగా తీసుకొనే మూలాశ్రీ ఈ మాటలు మాత్రం నమ్మలేకపోయాడు అప్పుడు బుద్ధుడు ఆ పిల్లవాణ్ణి ఐదు బిందెల బంగారాన్ని దాచిన చోటును మూలాశ్రీకి చూపమన్నాడు పిల్లవాడు చూపాడు. పునర్జన్మ ఎంత సత్యమో మూలాశ్రీ గ్రహించి ఆశ్చర్యపోయాడు.

ఆ సందర్భంలో బుద్ధుడు క్రింది శ్లోకం చెప్పాడు.

పుత్రా మే సంతి ధనం మేఽస్తి ఇతి బాలో విహన్యతే
ఆత్మా హి ఆత్మనో నాస్తి కుతః పుత్రః కుతో ధనమ్

-ధర్మపథం-5-3

"నాకు కొడుకులున్నారు, ధనం వుంది" అని ఆసక్తచిత్తులైన అజ్ఞానులు క్లేశములచే బాధింపబడుచున్నారు. తనకు తానే లేనప్పుడు ఇక కొడుకులు, ధనం తనదెట్లవుతుంది? ○○

కృతవర్మ ఉవాచ

శంఖచక్రగదాపాణే ద్వారకానిలయాచ్యుత
గోవింద పుండరీకాక్ష రక్షమాం శరణాగతమ్.

శంఖము, చక్రము, గద చేతులలో గలవాడవును, ద్వారకయందు నివసించువాడవునగు ఓ అచ్యుతా! గోవిందా! పుండరీకాక్షా! శరణుబొందిన నన్ను రక్షింపుము.

గీతావాహిని



ఆనందానుభూతికి సులభ మార్గము

బ్రహ్మానందము సులభముగ లభించుటకు **ఉపాయము**—'మోక్షము సులభముగ లభించుటకు మార్గమేది?' మోక్షము సులభముగ లభింపవలెననిన రెండు సాధనలను చేయవలెను-1. మనస్సులోగల పాపములను, దుర్గుణములను, కామక్రోధాదులను పోగొట్టుకొనవలెను. 2. మనస్సును నిరంతరము ఆత్మయందు లయింపజేయుచుండవలెను (ఆత్మధ్యానపరుడై యుండవలెను). మొట్టమొదట చిత్తమందలి కల్మషము (దోషము) దూరీకృతము కావలసియున్నది. ఈ కల్మష రాహిత్యమును గూర్చి భగవానుడు గీతయందు పదే పదే హెచ్చరించెను. ఏలయనిన, మలినచిత్తమున ఆత్మజ్ఞానముదయింపదు. కల్మషచిత్తమాత్మయందు లయింపదు. దృశ్యవాసనలు, పాపములుగల మనస్సు విజాతీయముగ నుండును గావున సజాతీయమగు ఆత్మయందది కలవదు. కావున దానియందలి దోషములను ప్రయత్నపూర్వకముగ తొలగించి నిర్మలమొనర్చినచో ఆత్మయందు లయించి పోవును. వాసనారాహిత్యము, ఆత్మచింతన రెండును ఆవశ్యకములే. ఒకవైపున చిత్తమును నిర్మలమొనర్చుచు, మఱియొకవైపున ఆత్మచింతనచే నద్దానిని ఆత్మయందు విలయమొనర్చు యత్నము చేయుచునుండవలెను.

ఈ ప్రయత్నమును ఏదియో ఒకానొక కాలమున చేసిన చాలదు, నిరంతరము చేయుచుండవలెను. అత్తఱి, మనుజుడు అతిసులభముగ బ్రహ్మానుభూతిని బడసి పరమానందమును కైవసము చేసికొనగలడు. పైన దెల్పిన సాధనలను జేయువారికి బ్రహ్మసాక్షాత్కారము సుళువుగ లభించును; చేయనివారికి ఎంత కష్టపడినను లభించదు.

యోగి సాక్షాత్ పరమాత్మను స్పృశించగలడు. ప్రపంచమున దృశ్యములో కాలము గడుపు ఏ వ్యక్తిగాని, దృశ్యవస్తువు ఏదిగాని బ్రహ్మమును తాకలేదు. మిథ్యా

వస్తువు సత్యవస్తువునెట్లు స్పృశించగలదు? స్వప్నపదార్థము జాగ్రతుని తగులగలదా? నిర్మలచిత్తుడగు ఒక్క ఆత్మధ్యానపరాయణుడే బ్రహ్మమును (ఆత్మను)

బ్రహ్మమందు లీనముకాగలడు. అత్తఱి యాతనికి కలుగు సుఖము ఇం తింతగాదు. (ఛాం. 7-23-1) అను నట్లు భూమారూపమగు అనంతసౌఖ్య మాతనికి కలుగును. దృశ్యవస్తువులయందట్టి సుఖము యుండదు. కనుకనే ఆ యాత్మ సుఖము 'అత్యన్తసుఖమ్' అని గీతలో చెప్పబడినది. హిరణ్యగర్భుని సుఖముకూడ ఆ యాత్మానందసాగరమున నొక బిందువేయని ఉపనిషత్తులు ఘోషించుచున్నవి. ఆ యాత్మానందము నెవరైనను పొందగలరు. ఈ జీవితమునందే పొందగలరు, పైన దెల్పిన ప్రయత్నముల నాచరించినచో. ○○

శిష్యుడు : ***గురుదేవా! శవాన్ని చూస్తే చాలు, తాకితే చాలు, స్నానం చెయ్యమంటారే! మఱి అట్టి శవరూపమైన శరీరంమీద జనానికి అంత వ్యామోహం దేనికండీ?***

గురువు : అదే మాయ. అజ్ఞానానికి లోనై మనుష్యుడు జడమైన శరీరాన్ని చైతన్యంగా భావిస్తూ దానిని చూచి మురిసిపోతున్నాడు. అపవిత్రమైన దానిని పవిత్రంగా భావిస్తూ దాని వెంట పరుగెత్తుతున్నాడు. రేపో మాపో పడిపోయేదానిని శాశ్వతంగా తలుస్తూ వెంటబడుతున్నాడు. అనాత్మ రూపమైనదానిని ఆత్మగా ఎంచుకుంటూ పొద్దస్తమానం దానినే ఆరా ధించుకుంటూ పోతున్నాడు. అట్లు చేయటం తగదు. మానవుని దుఃఖానికి మూలకారణం ఇదే. తనలో నిరంతరం వెలుగుతూ తన స్వరూపమే అయియున్న ఆత్మజ్యోతిని మఱచిపోవటం ఒక తప్పు. తనది కానిదై, తనను ఏనాటికైనా వదిలిపోయేటటువంటి శరీరాన్ని తానే యని తలంచడం రెండవ తప్పు. ఆ శరీరానికి బయట ఉన్న వస్తువులపై మమకారంపెట్టుకోవటం మూడవ తప్పు. ఈ మూడు తప్పులవల్లనే జీవుడికి కొండంత సంసార దుఃఖం నెత్తిన వచ్చిపడింది. ఆ తప్పులను సవరించుకోవటమే మోక్షం. ○○



1. రామ రామ రఘురామ పరాత్పర । రావణ సంహర రణధీరా
రథాంగధరగణ పతంగవాహన । రమారమణ నారాయణ
సారశీల సురలోల నిరంజన । సత్యపరాయణ సువిధాన
సరోజలోచన సురేశపాలన । శరణ్యముని బృందావన
దానవమర్దన దశరథనందన । తామసభంజన ధర్మగుణా
తాప వినాశన తత్త్వవిచారణ । తాపసజన పరిపాలన
జానకినాయక సత్యవిధాయక । జ్ఞానప్రదీపక శ్రీపతిరాం
సజ్జన రక్షక సౌఖ్యప్రదాయక । సర్వలోక పరిపాలన రాం
మురారి దానవ విరామ కేశవ । పరాత్పరాఘ విమోచనా

2. శ్రీ రఘురాం జయ రఘురాం । జయ జయ రాం జానకిరాం
జగదభిరామా రఘుకులసోమా । మంగళధామా మేఘశ్యామా

3 జయ రఘునందన జయజయ రామా । జయజయ జననీ జానకిరామా
దశరథనందన హే పరంధామా । దశముఖ మర్దన శ్రీ రఘురామా
ఖండనభీమా సీతారామా । భవభయ హరణా మేఘశ్యామా
జయ జయ రామా జయ రఘురామా । సీతారామా శ్రీ రఘురామా
పశుపతిరంజన పావనరామా । పాపవిమోచన పారగరామా

4. జయ జయ శ్రీ రామా । రఘువరా శుభకర శ్రీ రామా
రామా రఘుకుల జలనిధిసోమా । దనుజవిరామా పట్టాభిరామా
కామితదాయక కరుణాధామా । కోమలనీల సరోజశ్యామా

5. కనకాంబర, కమలాసన, జనకాఖిల రామ ।
సనకాదిక, మునిమానస, సదనానఘ రామ ।
శరణాగత, సురనాయక, చిరకామిత రామ ।
కుశికాత్మజ, మఖరక్షణ, చరితాద్భుత రామ ।
మునిమండల, బహుమానిత, పదపావన రామ ।
స్మరశాసన, సుశరాసన, అరిభంజన రామ ।
నరనిర్జర, జనరంజన, అఘమోచన రామ ।
కుసుమాయుధ, తనుసుందర, కమలాసన రామ ।
కరుణారస, వరుణాలయ, నతవత్సల రామ ।
శరణం తవ చరణం, భవహరణం మమ రామ ।

○○

రామాయణ ప్రభ

మాతృత్రయం

శ్రీ పోలేపెద్ది రాధాకృష్ణమూర్తి గారు ఎం.ఏ., ఎం.ఫిల్.
(నరసరావుపేట)

రామాయణం మన సమాజానికీ, అందులోని వ్యక్తులకూ, వ్యక్తిత్వాలకూ ప్రతిబింబం. రామాయణంలో మనకు ముగ్గురు తల్లులను చూపించాడు వాల్మీకి మహర్షి. కౌసల్య, సుమిత్ర, కైకేయి. ఒక ఇంటి కోడళ్లే, ఒకే వ్యక్తికి భార్యలే అయినప్పటికీ, ముగ్గురివీ మూడు విధాల మనస్తత్వాలు.

కౌసల్య నిత్యమూ తన కుమారుడి- శ్రీరాముడి-యోగక్షేమాలను కోరుకుంటుంది. అందుకనే రాముడు వనవాసానికి వెళుతున్నప్పుడు చాల బాధపడ్డది. అతని ప్రయాణాన్ని ఆపటానికి అనేక విధాల ప్రయత్నించింది.

సుమిత్ర హృదయం చాల విశాలమైంది. ఆమె వ్యక్తిత్వం మహోన్నతమైంది. ఏ విషయంలోనైనా సరే, తన కుమారుడు-లక్ష్మణుడు-బాధపడినా ఫర్వాలేదు గాని,అతడివలన ఇతరులకు మేలు జరగాలని ఆమె ఉద్దేశం. నిజానికి వనవాసానికి వెళ్లవలసిన అవసరం లక్ష్మణుడికేమీలేదుగదా! కాని, అతడు తల్లి వద్దకు వచ్చి, "అమ్మా! అన్నయ్య వెంట నేనూ వెళుతున్నా"నని చెప్పగానే, ఆమె ఎంతమాత్రమూ బాధపడలేదు. పైగా-

శ్లో॥ రామం దశరథం విద్ధి, మాం విద్ధి జనకాత్మజాం।
అయోధ్యామటవీం విద్ధి, గచ్ఛ తాత యథా సుఖం। -అయోధ్యాకాండ.40-9

"నాయనా! ఇకనుండి నీకు రాముడే తండ్రి. సీత తల్లి. అయోధ్యలోని రాజ సౌఖ్యాలు అడవిలో లేవే అని బాధపడవద్దు. ఆ అడవినే అయోధ్య అనుకో! జాగ్రత్తగా వెళ్లు" అన్నది.

ఒక విశేషం గమనించారా? సుమిత్ర 'వెళ్లు' అన్నదిగాని, 'వెళ్లిరా' అనలేదు. ఎందుకని? "నాయనా! వెళ్లటంవరకే నీ వంతు. ఎప్పుడు రావాలి? అనేది రాముడి ఇష్టం" అని ఆమె ఆంతర్యం. *(తరువాయి 18వ పేజీ)*



వసిష్ఠవాణి

యోగవాసిష్ఠసారము

శ్రీ వసిష్ఠ మహర్షి శ్రీరామచంద్రునకు ఇట్లు బోధించిరి–

ఐందవోపాఖ్యానము

ఓ రామచంద్రా! ఈ జగత్తు మనోమాత్రమే యనుటకు పూర్వము బ్రహ్మదేవుడు నాకు చెప్పిన ఆఖ్యానమును చెప్పెద వినుము–

ఒకానొకపుడు నేను 'ఈ సృష్టి సమూహము లెటనుండి యేతెంచినవి' అని బ్రహ్మదేవుని యడుగ ఆతఁడిట్లు చెప్పెను– మనస్సే ఈ సృష్టిరూపమున ప్రకాశించుచున్నది. పూర్వమొకానొక కల్పారంభమున నేను సృష్టిచేయనుంకించుచు, దివ్యదృష్టిచే నాకసమున పరికించి చూడ ప్రకాశమానములగు వేర్వేఱు బ్రహ్మాండములను గాంచి విస్మయమొంది అందలి ఒకానొక సృష్టియందలి సూర్యుని బిలిచి అవి యెట్లేర్పడినవో తెలుపుమని యడుగ సూర్యుఁడిట్లు చెప్పెను–

'దేవా! పూర్వకల్పమున కైలాస పర్వతము క్రింద జంబూ ద్వీపము యొక్క ఒకానొక భాగమున 'సువర్ణజట' యను ప్రదేశమున మరీచ్యాదులచే నిర్మింపఁబడిన యొక మండలమున ధర్మాత్ముఁడగు ఇందువను బ్రాహ్మణుఁడు, ఆతని పత్ని గలరు. సంతానము లేమి ఖిన్నులై, ఆ బ్రాహ్మణ దంపతులు కైలాస పర్వతముపై చాలా కాలము ఘోరతపంబు సల్ప, పార్వతీ సమేతుఁడై మహాదేవుఁడేతెంచి మనోరథమును దెల్పుమన అంత నా బ్రాహ్మణుఁడు మహాబుద్ధిశాలురగు పదిమంది పుత్రులు తనకు కలుగవలెనని ప్రార్థించెను. అట్లే అని చెప్పి మహాదేవుఁడు వెడలిపోగా వారిరువురు స్వగృహమున కేగిరి.

కాలక్రమమున వారికి పదిమంది పుత్రులు జనించిరి. వారు క్రమముగ సర్వశాస్త్ర పారంగతులైరి. ఇట్లుండ కొంతకాలమునకు వారి జననీ జనకులు దేహయాత్ర చాలించి విదేహకైవల్యమునొందిరి. అపుడు ఆ ఐందవులు చింతాక్రాంతులై కైలాస

పర్వతముపైకి జని వారిలో వారు 'లోకమున పరమ శ్రేయప్రదమైన వస్తువేది' యని పరస్పరము విచారించుకొనుచుండ జ్యేష్ఠభ్రాత 'బ్రహ్మదేవుని పదము ఉత్తమమైనది. నేను బ్రహ్మదేవుడను. నాచే ఈ జగంబంతయు సృష్టింపఁబడి లయమొందింపఁ బడుచున్నది. ఈ ప్రకారముగ దీర్ఘకాలము చింతించి ధ్యానించినచో ఆ బ్రహ్మపదము లభించు'నని చెప్ప 'తక్కిన సోదరులు సంతోషించి ఆ కైలాస పర్వతముపై పద్మాసనాసీనులై నేత్రములు మూసికొని బాహ్యవృత్తులను వదలి [illegible]

ఈ రీతిగా మనంబున భావన చేయుచునుండిరి. కాలక్రమమున వారి దేహములు కృశించి పడిపోవ మాంసాహారులగు వన్యమృగములు వానిని భక్షించివైచెను. కాని వారు అట్లే మనంబున ధ్యానించుచు చతుర్యుగాంతమున కల్పక్షయమగు వఱకు నుండిరి. మఱియు ఇపుడు కల్పారంభమున కూడా వారట్లే యుండిరి. ఈ ప్రకారముగ వారు బ్రహ్మదేవులైరి. ఈ పది బ్రహ్మాండములును వారి మనంబులయందు వర్తించుచున్నవి. అందు ఒకానొక బ్రహ్మాండమందు నేను సూర్యుఁడను!'

ఈ ప్రకారముగ ఆ సూర్యుడు పలికి యూరకుండ నంత నేను (బ్రహ్మదేవుఁడు) 'ఈ పది బ్రహ్మాండములుండ ఇక మరల నా సృష్టిచే నేమి ప్రయోజనము' అని యడుగ సూర్యుఁడిట్లు పలికెను- మీరు నిష్కాములు. ఈ సృష్టి మీ లీలామాత్రము, సత్పురుషులు ప్రాప్తించిన కర్మను ఆసక్తిరహితులై ఆచరింతురు. ఆత్మజ్ఞులకు కర్మచేగాని, కర్మత్యాగముచేగాని ప్రయోజనము లేదు. అయినను నిష్కామ బుద్ధిచే ప్రాప్తించిన కర్మను జేయుఁడు. వారి వారి మనంబులందు సృజించుకొనిన దానిని నశింపజేయుటయందు వారు వారు తప్ప తదితరులెవరును శక్యులు కారు. మనస్సే సుఖదుఃఖములకు కారణము. ○○

(16వ పేజీ తరువాయి)

సుమిత్ర చెప్పిన ఈ మాటలలో ఇంకా అనేక విశేషార్థాలున్నై.

కైక తన కుమారుడు-భరతుడు-సుఖపడాలని కోరుకొంటుంది. సమంజసమైన కోరికే! కానీ అది నెఱవేఱటానికి ఎదుటి వ్యక్తిని కష్టాలపాలు చేస్తుంది. అందుకనే, 'భరతుడికి రాజ్యాభిషేకం జరగా'లంటూ, అంతటితో ఆగకుండా 'రాముడు పధ్నాలుగు సంవత్సరాలు వనవాసానికి వెళ్లా'లని దశరథుడిని కోరింది. అదీ ఆమె మనస్తత్వం.

ఈ విధంగా ఒక లోచూపుతో చూచినట్లయితే, రామాయణంలోని పాత్రలలో ఎంతటి వైవిధ్యమున్నదో, ఆ వాల్మీకి మహర్షి కవిత్వ మహత్త్వమెంత గొప్పదో మనకు తెలుస్తుంది. ○○



విద్యాధర రాజ్యమును పరిపాలించుచున్న జీమూతకేతుని యొక్క కుమారుడే జీమూతవాహనుడు. రాజకుమారునకు పట్టాభిషేకము గావించి జీమూతకేతుడు, ధర్మపత్నీ సమేతముగ వానప్రస్థాశ్రమమును స్వీకరించెను. జీమూతవాహనుడు మాతాపితరుల యెడల మిక్కుటమగు భక్తిశ్రద్ధలు కలిగియుండెను. అక్కారణమున అతడు తఱచుగా అరణ్యమునకేగి అచట తన తల్లిదండ్రులను సేవించి తిరిగి వచ్చుచుండెను.

ఒకపర్యాయము అతడు అరణ్యముగుండా వెళ్ళుచుండగా త్రోవలో మలయవతి అను రాకుమార్తెను చూచి ఆమెను పరిణయమాడవలెనని తలంచెను. అందులకు ఆ ఇరువురి తల్లిదండ్రులును సమ్మతించిరి. మరునాడు జీమూతవాహనుడు మిత్రునితో గూడి వనవిహారము సలుపుచుండగా, ఒకచోట పాముల యొక్క ఎముకలు గుట్టలు గుట్టలుగ పడియుండుట గమనించి కారణమును తెలుసుకొనగోరెను. అతని మిత్రుడు ఇట్లు బదులు చెప్పెను–"పక్షిరాజు ప్రతిదినము పెక్కు సర్పములను భక్షించుచుండుటను చూచి, ప్రతిదినము ఒక సర్పము పక్షి రాజునకు ఆహారముగ పంపబడులాగున వాసుకి ఒడంబడెను. అందుచే ఈ గుట్టలు ఏర్పడియున్నవి"

ఆనాడు పక్షిరాజుకు ఆహారమగుటకు శంఖచూడుడు అను సర్పము అచటకు వచ్చెను. అతని వెంట అతని తల్లియు విలపించుచు రాసాగెను. పిదప శంఖచూడుడు వాసుకి పంపిన ఎర్రని దుస్తులు ధరించి వధ్యశిలను సమీపింపబోవుచుండెను. ఈ దృశ్యమంతటిని చూచి జీమూతవాహనుని హృదయము ద్రవించిపోయెను. శంఖచూడునికి మారుగ తానే ఆహారమగుటకు నిశ్చయించుకొనెను. శంఖచూడుడు వారించుచున్నను లక్ష్యపెట్టక తన మిత్రునివద్దగల ఎర్రని వస్త్రములను ధరించి అతడు వధ్యశిలపై నిలబడెను. సమయమగుటచే పక్షి వచ్చి జీమూతవాహనునే

సర్పముగ తలంచి అతనిని భక్షింపసాగెను.

జీమూతవాహనుడు వనమునకేగి ఎంతసేపటికి తిరిగి రానందున అతని బంధుమిత్రులు, మరియు అరణ్యమునవేగల తల్లిదండ్రులు అతని కొరకు వెతకుచు పక్షి ఉన్నచోటికి వచ్చిరి. జీమూతవాహనుని పక్షిరాజు భక్షించుటను చూచి ఎంతయో విలపించసాగిరి. అపుడు ఆ పక్షి నిజవిషయమును గ్రహించి జీమూతవాహనుని యొక్క పరోపకార స్వభావమునకు మిక్కిలి ఆశ్చర్యమొందెను. తత్క్షణమే ఇంద్రలోకమునకేగి అమృతమును తీసుకొనివచ్చి జీమూతవాహనుని మరియు మృత సర్పములను బ్రతికించెను. ఇకమీదట సర్పములను భక్షింపనని ఆ పక్షిరాజు పలికెను. అచట దేవతలు ప్రత్యక్షమై జీమూతవాహనుని విద్యాధర చక్రవర్తివి కమ్మని ఆశీర్వదించి, ఆతనికి స్వర్ణచక్రములు గల రథమును బహూకరించిరి. అనంతరము అతడు మలయవతిని పట్టమహిషిగ చేసుకొని బహుకాలము రాజ్యమును పరిపాలించెను.

(తాను కష్టపడియైనను ఒక ప్రాణికి హితముచేయుట ఒక గొప్ప ఆదర్శము. అట్టి త్యాగశీలత్వముచే గొప్ప గొప్ప కార్యములు సాధింపబడగలవు. త్యాగము, పరోపకారము మొదలగు సుగుణములను మానవుడు ప్రయత్నపూర్వకముగ సాధించి మానవ జీవితమును చరితార్థమొనర్చుకొనవలెను.) ○○

ముక్తికి మార్గము

బాహ్యే నిరుద్ధే మనసః ప్రసన్నతా
మనః ప్రసాదే పరమాత్మ దర్శనమ్
తస్మిన్ సుదృష్టే భవబన్ధనాశో
బహిర్నిరోధః పదవీ విముక్తేః.

బాహ్యములగు దృశ్య విషయములపైకి మనస్సును పరుగిడకుండ నిగ్రహించినచో, అపుడు మనస్సు నిర్మలమగును. మనస్సు నిర్మలమైనచో పరమాత్మ యొక్క దర్శనము (సాక్షాత్కారము) కలుగును. పరమాత్మ యొక్క సందర్శనముచే సంసారబంధము నశించును.

కాబట్టి దృశ్య విషయములపైకి మనస్సును పరుగిడకుండ నిరోధించుటయే మోక్షమునకు ఏకైక మార్గము.

ఆరోగ్యసాధన

మొక్కజొన్న

ఓంప్రకాశ్

మొక్కజొన్న భారతదేశపు పంట కాదు. ఇది అమెరికా నుండి దిగుమతి అయింది. ఇప్పుడు భారతదేశమంతటా పండిస్తున్నారు. జొన్న తప్ప ఇతర ధాన్యాల కన్నా మొక్కజొన్నలో పోషక విలువలు ఎక్కువ.

పోషక విలువలు

ధాన్యం పేరు	తేమ	మాం.కృ	క్రొవ్వులు	సేం.ల	పిప్పి	పిం.ప.
లేత మొక్క జొన్న	79.4%	4.3%	0.5%	0.7%	–	15.1%
ముదురు మొక్కజొన్న	14.9%	11.1%	3.6%	1.5%	2.7%	66.2%
మైదాపిండి	11.5%	0.6%	0.5%	0.4%	–	87.0%

లేత మొక్కజొన్న కండెలను పచ్చిగాగానీ, కాల్చిగానీ తింటే తేలికగా జీర్ణం అవుతాయి. ముదిరిన మొక్కజొన్నల్లో ఆహార విలువలు అధికంగా వున్నాయి. పిప్పిపదార్థం ఇతర ధాన్యాలలోకన్నా, ఇందులో ఎక్కువగా వుండటంవల్ల శరీరానికి పోషకత్వాన్నివ్వడమేకాక, మలాన్ని సుళువుగా జారీచేస్తుంది.

మొక్కజొన్నల నుండి మైదాపిండి తయారగును. మొక్కజొన్నలను పిండిగా మార్చి రొట్టెలు చేసుకుని తినవచ్చు. జావగా–అన్నముగా కూడా తినవచ్చు.

లేత మొక్కజొన్నలో, సున్నం=0.01% మై.గ్రా; భాస్వరం=0.10% మై.గ్రా.; ఇనుము=0.7% మై.గ్రా. ఉన్నాయి. 'ఏ' విటమిను 42 INU; 'సి' విట మిను 4 INU ఉన్నాయి. ఇది ఇచ్చే శక్తి 82 కేలరీలు.

మొక్కజొన్నగింజల్లో సున్నం=0.1% మై.గ్రా.; భాస్వరం=0.33% మై.గ్రా.; ఇనుము=2.1% మై.గ్రా. ఉన్నాయి. ఇది ఇచ్చేశక్తి 342 కేలరీలు. ○○

ఆధ్యాత్మిక  కథలు

పూర్వము ఒక రాజు ఒకానొక రాజ్యమును పరిపాలించుచుండెను. అతడు జనక మహారాజువలె లోక వ్యవహారములను సలుపుచున్నప్పటికిని నిర్లేపుడుగ రాజ్యపాలన గావించుచుండెను. పూర్వపుణ్య సుకృతము వలన ఆ రాజు బ్రహ్మజ్ఞానమును కలిగియుండెను. అతడు తన ప్రజలను కన్నబిడ్డలవలె చూచుకొనుచు వారికి కావలసిన అన్ని అవసరములను తీర్చుచుండెను. ఆ సమయములో సకాలమునకు వర్షములు పడుచుండెను. ఆ దేశ ప్రజలకు శత్రుభయము లేదు. భూమి సస్యశ్యామలముగ ఉండుచుండెను. దేశప్రజలందరు తమ రాజును దైవముగ భావించుచు, ఆ రాజుయొక్క ఆజ్ఞలను శిరసావహించుచుండిరి.

ఆ దేశములోని కొంతమంది పండితులు రాజు బ్రహ్మజ్ఞాని ఎట్లు కాగలడని విమర్శ చేయుచుండిరి. సామాన్య మానవునివలెనే ఆ రాజు కూడ రాగద్వేషములకు, నిందాస్తుతులకు లోబడినవాడే అని ప్రచారము చేయసాగిరి. ఒకసారి వారు నేరుగా రాజభవనమునకు వెడలి రాజును సమీపించి ఇట్లు ప్రశ్నించిరి-

"ఓ రాజా! మీరెంతో గొప్పవారు అని, ఆత్మజ్ఞాన సంపన్నులని, ద్వంద్వములకు అతీతులని, ప్రాపంచిక సంస్కారములు ఏమాత్రము లేనివారని ప్రజలు చెప్పుకొనుచున్నారు. మీరు కూడ సామాన్యునివంటి వారేనని, ప్రియాప్రియములు కలవారని, సమత్వబుద్ధి, అసంగబుద్ధి కలిగినటువంటివారు కాదని మేము తలంచుచున్నాము. మాకు సమా

ధానము నొసంగుడ"నిరి.

వారి మాటలను విని రాజు శాంతముతో ఇట్లు ప్రత్యుత్తరమిచ్చెను- "ఓ పండితులారా! రేపు మీకు సమాధానమిచ్చెదను. కావున మీరందరు రేపు వచ్చి మీ సంశయములను తీర్చుకొనవచ్చును" అని పలికి వారిని పంపివేసెను

మరునాడు ఆ పండితులందరు రాజసభలోనికి ప్రవేశించుటకు ముందుగనే వెలుపలగల ఒక విశాల భవనమునందు వారికి ఒక విందు ఏర్పాటుచేయబడెను. అక్కడగల రాజసేవకులు ఆ పండితులందరిని విందు భోజనమునకు ఆహ్వానించిరి వారందరిని పంక్తిలో కూర్చుండబెట్టి, రాజసేవకులు రకరకములైన, రుచికరములైన పిండివంటలను వారికి వడ్డించసాగిరి. కొంతసేపటికి పండితులు తమ తమ శిరస్సులపైన ఒక కత్తి వెంట్రుకచే కట్టబడి వ్రేలాడబడియుండుటను గమనించిరి. ఆ కత్తి తమ నెత్తిపై పడునేమో అని భయపడుచు వారు త్వరత్వరగా విందు భోజనము నారగించి రాజదర్బారులోనికి ప్రవేశించిరి.

అచట రాజు వారిని చూచి-"ఓ పండితులారా! విందు భోజనము చక్కగాఉన్నదా? పిండివంటలు మీకు తగినట్లు రుచికరములుగా ఉన్నవా? దయచేసి తెలుపుడు" అని పలికెను. అంతట వారు "రాజా! మా దృష్టి అంతయు మా తలలపై వ్రేలాడకట్టబడియున్న కత్తులపైననే ఉండెను. అవి ఏ క్షణమున మా శిరస్సులపై బడునో అను చింతయే మాకు ఉండుటవలన భోజనమును త్వరత్వరగా పూర్తిచేసితిమి. వంటకముల యొక్క రుచినిగురించి ఆలోచించు తీరికయే మాకు లేకపోయెను. వాటి రుచి మాకిపుడు ఏమియు గోచరించుటలేదు"అని ఏకకంఠమున చెప్పిరి.

వారి మాటలను ఆలకించి రాజు-"ఓ పండితులారా! రాజ్య వ్యవహారములను సలుపుచున్నప్పటికీ నా దృష్టి ఎల్లపుడు భగవంతుని పైననే ఉండును. వారినే నేను నిరంతరము ధ్యానించుచు, స్మరించుచు ఉందును.

[illegible]

సాధకులు ఈ క్రింద తెలుపబడిన మహోన్నత భావములను నిరంతరము మననము చేయుచుండవలెను.

[illegible]

[illegible]

నేను కేవలము దేహేంద్రియ మనోబుద్ధులకంటెను, ప్రకృతికంటెను విలక్షణమైనదియు, సచ్చిదానంద రూపమైనదియూ, అద్వయమైనదియునగు పరబ్రహ్మమునే అయి యున్నాను. ౦౦

అందువలన నేను ఈ శీతోష్ణములను, సుఖదుఃఖములను, నిందాస్తుతులను లెక్కచేయక నిర్లిప్తుడనై, అసంగ బుద్ధిని, సమబుద్ధిని కలవాడనై రాజ్య పాలన గావించుచున్నాను" అని చెప్పెను.

రాజు యొక్క చక్కటి సమాధానమును విని ఆ పండితులందరు ఎంతయో సంతోషించి, తమ రాజు యొక్క ఆత్మానుభూతికి ఆశ్చర్య చకితులై, తమ తప్పిదమును క్షమించుడని రాజును ప్రార్థించి పండితులు వెడలిపోయిరి. వారి వారి జీవితములను సంస్కరించుకొనిరి.

నీతి : అజ్ఞానియగు మనుజుడే లాభాలాభములకు, సుఖదుఃఖములకు, ద్వంద్వములకు లోబడి అశాంతిపాలగునుగాని, భగవంతుని, ఆత్మను ఎఱిగినట్టి మహాత్ములు కాదు. వారు ఎట్టి పరిస్థితులందైనను మేరు సమాన గాంభీర్యముగలవారై నిర్వికారముగ, నిశ్చలముగ ఉండుచు పరమశాంతిని అనుభవించుచుందురు. కనుక ఏనాటికైనను దేహవియోగము, బంధువియోగము తప్పదని తలంచి జనులు శాశ్వత పరమాత్మను ఆశ్రయించి, సచ్చిదానందాత్మస్వరూపులై విలసిల్లుచు అనంతానందమున ఓలలాడవలెను. వ్యవహారము నలుపుచున్నను దైవదృష్టిని విడనాడక ప్రశాంత జీవితమును గడుపుచుండవలెను. ౦౦

సద్గురు సంభాషితములు

శ్రీ మహర్షి మలయాళస్వాములవారు ఇట్లు బోధించిరి—

1. మీలో చాలామందిన్ని పుస్తకములోగల శుద్ధాశుద్ధ అనగా తప్పొప్పులపట్టీ చూచి యుందురు. మొదట అశుద్ధాక్షరములను చూపిన పిమ్మటనే శుద్ధపదములను చూపుదురు. దీనివల్ల నేమి తేలుచున్నదన, గురువులు శిష్యులకు మొదట తమలోగల దోషములను చూపి వానిని తొలగించేలాగున చేసిన పిమ్మటనే శుద్ధానుష్ఠానములను ఉపదేశించవలయును. అట్లుగాక కొందరు గురువులు శిష్యులలో గల లోపములను సవరణ చేయకనే యుపదేశము చేయుదురు. ఈ పద్ధతి మంచిది కాదు. ఇందువల్లనే కొన్ని సాంప్రదాయములలో నున్నవారికి లోపములు గలుగుటకు కారణము. అట్టివారు అక్షరతప్పులుగల గ్రంథమువలెనే యుందురు.
2. సంస్కృతమనగా సంస్కరింపబడినదని యర్థము. ఆలాగున సంస్కృతము చదువు వారందరును తమ యాత్మను సంస్కరించుకొనవలయును. అప్పుడే సంస్కృతము చదివిన వారగుదురు. అనగా ఆత్మలో నుండి ప్రకృతిని వేరుపరిచి ఆత్మను ప్రకృతి రహితముగా జేసికొనవలయును. ఇది సంస్కృత మొక్కదానికి మాత్రమే గాదు, విద్యాభ్యాసము చేయువారందఱును, అవిద్యను రహితమొనర్చుకొనవలయును. అట్టి దానికి విద్యయనబడును. లేనిచో అవిద్యయేయగును. అలాగున తపస్సు జేయువారుగూడ జ్ఞాపకమునుంచుకొనకపోయిన తపస్సు తమస్సేయగును. అదే తీరున యోగపరులున్ను యోచించుకొనవలయును. లేకపోయిన యోగము వియోగమునే పొందునని మరవకూడదు. అట్లే జ్ఞానులున్ను భక్తులున్ను యుందురని మరువకూడదు. జ్ఞానము అజ్ఞానముగాను భక్తి భుక్తికొఱకు మాత్రము మారుచుండునని గ్రహించుకొనుడు.
3. ఆత్మజ్ఞాన ప్రకాశము గలుగనివారు యెల్లప్పుడు ఏకాంతస్థలములో నుండువారు తమ్ము గొప్పవారినిగా తలంచి యీలాగున చెప్పుదురు. దృశ్య విషయములను

చూచుటచేతను, దృశ్యగుణముల గురించి వినుటచేతను, దృశ్యవాసన తగులుట చేతను, మనస్సు ఆ ఆకారమును పొందుటచేతను, వికారమగుట చేతను ఆలాటి దోషములు లేని ఏకాంతమున ప్రపంచమునకు దూరముగా యుంటున్నామని వచింతురు. ఇదొక విధముగా సాధకులకు గలుగవచ్చును.

బోధైకజ్ఞానులు అట్లు చెప్పరు ఒక ఇంటిలో దీపము వెలుగుచుండిన ఏ కిటికీలద్వారా గాని, తలుపుల ద్వారాగాని, కారుచీకటి కాలములోనైనను ఆ తమస్సు యేలాగున ఇంటి లోభాగమునకు ప్రవేశింపజాలదో ఆలాగున చక్షుశ్శ్రవణాదియే ఇన్ద్రియముల ద్వారములోనైనను ఆత్మజ్ఞానజ్యోతి వెలుగుచుండు మహనీయాత్ముని హృదయము లోనికి ప్రకృతి గుణములు ప్రవేశింపజాలవు. ఇదే దానికి గురుతు. అయితే అభ్యాసి కిన్ని సాధకునకున్ను ఇది సాధ్యము కాదు. ఆరూఢునికి మాత్రమే సాధ్యము.

ఓ సాధువులారా! కాలగతి నిమిష నిమిషమునకు మారుచున్నది. పూర్వకాలము సమయమునంత జాగ్రత్తపరచి, చెప్పుటకు అంత యనుకూల పరిస్థితిలో లోక ముండినది కాదు. యేలన అప్పుడు గడియారము మొదలగు యంత్రములుండి నవి కావు. ఇప్పుడో నిమిషము కాదు, సెకండు కాలమునుగూడ గుర్తుపెట్టి చెప్పే కాలము వచ్చినది. కావున కాలముయొక్క విలువను కనిపెట్టి జాగ్రత్త వహింప నిచో, సాధులోకము ఉద్ధరింపబడజాలదు. అనగా కాలాతీతమగు బ్రహ్మమును పొందజాలము. కాలమునకు లోబడిపోవడమే కాలునికి (మృత్యువునకు) లోబడి పోవటమని మరువకుడు.

5. పుణ్యకర్మలు గూడ జ్ఞానప్రాప్తికి ప్రతిబంధకమని కొందఱు తెలుపుదురు. సకామ మయినచో యొకవేళ ఆలాగున యుండవచ్చును గాని నిష్కామమయినచో గాలిచే అగ్ని ప్రజ్వలించునటుల కర్మరాశినంతటిని భస్మమొనరించును. మొట్ట మొదట పుణ్యకర్మ ప్రభావముచేతనే జ్ఞానమావిర్భవించును. పాపకర్మ మాత్రము జలము అగ్నిని చల్లార్చునట్లు జ్ఞానమును నశింపజేయును. ○○

ఓం

నన్ను నమ్మినవారి [illegible]

నన్ను [illegible]

నన్ను నమ్మినవారి

నన్ను [illegible]. (శ్రీకృష్ణు[illegible]

ప్రేమ - గోపాలుడు

కొందరి మాటలు ముల్లులై ఎదుటివారి మనస్సును చిల్లులుగా తూట్లు పడునట్లు యుండును. అట్టి గాయాలకు 'ప్రేమ' అను రెండక్షరములతో కూడిన మందు వాడినచో వెంటనే ఆ గాయము నయమగును. భగవంతుడు దయామయుడు, ప్రేమమయుడు, కరుణామయుడు వారి మాటలు ఇంపుగను, సొంపుగను, సౌమ్యము గను, మృదువుగను, మధురముగను వుండి ప్రతి మాటయు ఎంతో అంతరార్థముతో కూడుకొని యుండును.

ఒకనాడు బాలకృష్ణుడు తల్లియగు యశోద చీర కొంగు పట్టుకొని లాగుతూ "అమ్మా! ఈ రోజు గోపాలురతో గోవుల వెంట అడవులకు వెళ్తా"నన్నాడు.

అందులకు యశోద "నాయనా! అడవులంటే సామాన్యంగా భావిస్తున్నావు. అడవులు రాళ్ళు, రప్పలు, పురుగులు, తేళ్ళు, పాములు మొదలగువాటితో నిండి యుండును. ఈ రోజు నీకు చెప్పులు కుట్టిస్తాను అవి ధరించి రేపు అడవికి గోవులతో వెళ్ళు నాయనా!" అని తల్లి చెప్పెను.

"అమ్మా! మన గోవులు చెప్పులు లేకుండా అడవిలోకి రోజూ పోవుచున్నవే! వాటికి చెప్పులు కుట్టించి పంపాలని ఎవరూ ఆలోచించుటలేదే!" అని బాలకృష్ణుడు చమత్కారముగ, ముద్దుగ తల్లితో పలికెను.

"అవి పశువులు గదా, నాయనా!" అని తల్లి జవాబిచ్చెను.

"అమ్మా! అవి పశువులైనా తమ ఆహారాన్ని పాలుగ మార్చి మనకిస్తున్నాయి. వాటికున్న కృతజ్ఞతాభావము మానవులలో లేకున్నది. నేను ఒక్క దినము గోవులను చూడకపోయినా అవి కన్నీరు కారుస్తాయి. నా నోటి శబ్దము విన్నంతనే తోకలెత్తు కొని ఆనందంగా వింటూ వుంటాయి. నావైపు చూస్తూ వుంటాయి. దూడలు కూడ పాలు తాగుతూ నా శబ్దము విన్నంతనే పాలు త్రాగుట మానేసి నావైపు చూస్తుంటాయి.

గోవులు చెప్పులు లేకనే అంతటా సంచరిస్తూంటాయి. అవి లోకానికి ఎంతయో ప్రయోజనమును కలుగజేస్తుంటాయి. పరోపకారము గావిస్తూంటాయి" అని గోవులలోని గొప్పతనాన్ని బాలకృష్ణుడు తన ముద్దు మాటలతో తల్లికి వివరిస్తూ తద్వారా మనందరికి చక్కటి బోధ చేసెను. OO

ప్రశ్నోత్తర వేదిక ?



సందేహాలు - సమాధానాలు

డాక్టర్ ఎస్.బి.రఘునాథాచార్యులు గారు M.A.,Ph.D.

(తిరుపతి)

ప్రశ్న : *నా ధర్మం నాకు రుచించడం లేదు. ఇతరుల ధర్మం నన్నాకర్షిస్తున్నది. దాన్ని చక్కగా చేయగలుగుతున్నాను. దానివల్ల నాకు భౌతికమైన ప్రయోజనం కూడా కనపడుతున్నది. ఈ సమాజంలో నా ధర్మం నాకు పనికిరానప్పుడు పరధర్మాన్ని ఆశ్రయించడం తప్పా?*

జవాబు : తాత్త్వికదృష్టితో ఆలోచించినప్పుడు తప్పని చెప్పక తప్పదు. ఇతరుల ధర్మం నీకెంత అందుబాటులో వున్నా, ప్రయోజనకారి అయినా, స్వధర్మం ఎంత నీచంగా నీకు కనబడ్డా నీ ధర్మాన్ని నీవు వదలకుండా ఆచరించడమే మంచిది. స్వాభావికమైన కర్మలను ఆచరించడం వల్ల నీకు పాపం అంటదు. స్వధర్మాన్ని వదిలి అట్లే పరధర్మం కోసం పాకులాడితే ఒకరిపై ఒకరికి అహంకారం, అసూయ, దురభిమానం, పోటీ పెరిగి సమాజ వ్యవస్థ కూలిపోయి పాపాలకు ప్రతివాడూ పాల్పడతాడు.

కనుక ఏ పరిస్థితిలోను పరధర్మంలోకి పారిపోవడం మంచిది కాదు. తనకు స్వభావసిద్ధమైన కర్మను, ఎంత దుష్టమైన దాన్నైనా వదిలిపెట్టకూడదు. ఎందుకంటే నిప్పుచుట్టూ పొగ ఉన్నట్లు, ప్రకృతి సంబంధం చేత ప్రతికర్మకు దోష సంబంధం వుండక మానదు. పొగను చూచి భయపడి నిప్పును వదలి పారిపోయినట్లు స్వధర్మంలో దోషాన్ని చూచి పారిపోకూడదు.

శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్ ।
స్వభావనియతం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్ ॥ (భగవద్గీత 18-47)

పరమార్థసూక్తులు



- లోక వ్యవహారములను పరమార్థ సాధనములుగా మలుచుకోగలగినవాడు మహాత్ముడు.
- ప్రపంచ వ్యవహారములను ధర్మబద్ధముగ నెరవేర్చువాడు ఉత్తముడు.
- బాహ్యమున ధర్మాచరణ, అభ్యంతరమున జ్ఞానవిచారణ కలిగియుండవలెను.
- పరమాత్మతో చేరి సుఖమును పొందు సాధనము ధర్మము.
- నిజాయితీలేని వ్యాపారము, దానములేని సంపద, శీలములేని విద్య, క్రమశిక్షణలేని రాజకీయము నిరుపయోగములు.
- స్త్రీలకు నగలకంటె ఉత్తమమైన ఆభరణము భర్త.
- క్రోధము రాకుండా నిరోధింపగలిగినవాడు ఉత్తముడు. ○○

ప్రశ్న : నేను చేస్తున్న పనులన్నీ నా ప్రయోజకత్వంవల్లనే సాధింపబడుతున్నాయనీ, నా తెలివితేటలవల్లనే ఇతరులకంటే గొప్పగా ఎన్నో కార్యాలు సాధించానని చాలా రోజులు అహంకారపడ్డాను. ఏ పని చేసినా కలిసి రాలేదు. నేను ఏమీ చేయలేనని అర్థమయింది. ఏం చేయాలి? నేనెలా ప్రవర్తించాలి?

జవాబు : ఎప్పుడూ అపజయం కలిగినప్పుడే మన స్వరూపం మనకు అర్థమవుతుంది. నిరుత్సాహ పడకండి. కర్మయోగాన్ని అభ్యాసం చేయండి. మానసికంగా మీరు చేసే ప్రతి పనిని ఫలాపేక్ష లేకుండా భగవంతునికి సమర్పించండి. ఆయన పైనే మనస్సును నిలపండి. నిష్కామబుద్ధితో, కర్తవ్యభావనతో, యోగనిష్ఠతో దేవుణ్ణి నమ్మి ప్రవర్తించండి. మీ యోగక్షేమాలు ఆయనే చూసుకుంటాడు. దిగులుపడకండి. విఘ్నాలకు వెనుకంజ వేయకండి.

చేతసా సర్వకర్మాణి మయి సన్న్యస్య మత్పరః
బుద్ధియోగముపాశ్రిత్య మచ్చిత్తః సతతం భవ॥ (భగవద్గీత 18-57)

○○

శ్రీ శీమకుర్తి వెంకటరమణమ్మ గారు (గుత్తిందీవి)

మానవుని తప్పుదారిని నడిపించి హానిని కలిగించు చెడ్డ గుణములలో క్రోధము చాలా చెడ్డది. కామము, క్రోధము, లోభము, మోహము, మదము, మాత్సర్యము-అను ఈ ఆరూ కూడా మానవునికి శత్రువులే. మనస్సు ఏ మంచిపనైనా చేద్దామని అనుకొంటే ఈ ఆరుగురు శత్రువులు ఆరు త్రాళ్ళు కట్టి లాగుదురు. ఈ ఆరుగురిని జయించినవాడే మానవుడు. కామము మానవుని అంధునిగా చేయును. క్రోధము దానవునిగా మార్చును. కామక్రోధములు రెండును పాపకార్యములు చేయుటకు బలమైన ప్రేరేపణ కలిగించును. కామక్రోధములయొక్క వేగమును తగ్గించుకొని శాశ్వతానందమును పొందవలెను.

కోపిష్టిని ఎవరు ప్రేమిస్తారు? వారిపై హేయభావం మనస్సులో స్థిరముగా ముద్ర వేసి వుంటుంది. కోపమంటే ఒక ఆటంబాంబును ప్రయోగించడమన్న మాట. కోపం బాంబుకంటే కూడా భయంకరమైనది, హానికరమైనది కూడా. బాంబుకు గురి అయిన మనిషి ఒక్కమారుగా చనిపోతాడు. కానీ కోపమొక సంస్కారముగా మారిన మనిషి అడుగడుగునా దుఃఖిస్తూ బాధపడతాడు. కోపం ఆటంబాంబుకి జన్మనిచ్చిన తల్లి. కావున ఇతరులెవ్వరైనా మీమీద కోప బాంబులను విసిరివేయడానికి సిద్ధముగా వున్నారని తెలియగానే 'శాంతి'యనే వజ్ర కవచం ధరించి మిమ్మల్ని మీరు రక్షించుకోండి.

క్రోధము మిక్కిలి భయంకరమైనది. దీనిచే మనస్సు కలవరమొందును, సౌఖ్యము శూన్యమగును. దేహమందుండు రక్తము విషరూపముగా మారి రోగకారణమగును. మిక్కిలి తీవ్రత కలిగెనేని చిత్తచాపల్యము మతిభ్రమించుట ఈలాంటి వికారములు కలుగును. నీపై ఎవ్వరైనను కోపించిన తిరిగి వారిపై కోపము రాకుండా వుండుటకు ప్రయత్నించి పది అంకెలు లెక్కించి జవాబు చెప్పవలెను. నీకు శ్రమ ఇచ్చెడివారిపై నీకెందుచేత కోపము రావలెను. అన్నిటికన్న ఎక్కువ శ్రమను కలుగ

జేసెడు కోపముపై ఏల కోపము రాకూడదూ? అని నీ మనస్సును ప్రశ్నించుకోవలెను. అగ్ని తాను దహిస్తూ తనను ఆశ్రయించిన వాటిని కూడా దహిస్తుంది. అలాగే క్రోధము వ్యక్తికి హాని కలిగిస్తుంది. అంతే కాదు అతని సహచర్యంలో వున్నవారికి కూడా హాని కలిగిస్తుంది. అందుకే పెద్దలు క్రోధము, క్రోధాగ్ని సమానమన్నారు. కోపము వచ్చినప్పుడు సామానులు విసరి బద్దలు కొడతారు. కోపము తగ్గిన తరువాత తన పొరపాటును తెలుసుకొని బాధపడినను విరిగిన వస్తువులను అతికించలేరు. కోపముతో ఎదుటివారిని తిట్టరాని తిట్లు తిట్టి తరువాత పశ్చాత్తాపము పడినను ఎదుటివారి బాధను దూరం చెయ్యలేరు. కోపం విజృంభిస్తే సమ్మోహం పుడుతుంది. సమ్మోహమంటే కార్యాకార్య వివేకభావం లేకపోవడం. అంటే చేయదగినది, చేయ తగనిది, తెలివి లేకపోవడం, ద్వేషము ఎచ్చటనుండునో కోపమునచ్చట నుండును. కోపము ద్వేషముయొక్క సహవాసి. కావున కోపమునకు దూరముగా నుండుట మంచిది. కామము, క్రోధము, లోభము వంచన, నింద, అసూయ, మదము, ద్వేషము, భయము వీటిని విడువవలెను.

ఒక ఇంటిలో మధ్యాహ్నంవేళ కలహం జరిగెను. అందులో ఒకడు అన్నం కుండను బ్రద్దలు గొట్టెను. ఇంటి దూలాన్ని గ్రుద్దుతున్నాడు. తినే అన్నమూ పోయింది. దూలాన్ని గ్రుద్దడంవల్ల చేతికి నొప్పి పట్టినది. కానీ ఆ ఆవేశములో వానికది తెలియదు. తెలిస్తే అలా చేయడు. కోపాధిక్యం వల్ల మంచి చెడు తెలుసుకోలేడు. మనస్సునెప్పుడు వశం చేసుకొంటాడో అప్పుడు విధేయాత్ముడవుతాడు.

ఆధ్యాత్మికత అనేది అవసరమైయున్నదే కానీ అభిరుచిలాంటిది కాదు. ఇష్టమైన పనిని నీవు ఆచరిస్తావు, కష్టమైనదానిని వదిలిపెడతావు. ఆధ్యాత్మికత ఇష్టాఇష్టాలపై ఆధారపడలేదు. అది మానవునికి అత్యంత అవసరమైన విషయమై యున్నది. ఆధ్యాత్మికతయనునది నిన్ను నీకు సన్నిహితునిగా చేస్తుంది. నీకు నీవు దూరమై బ్రతుకుటయనునది ఎంత ప్రమాదమో ఆలోచించు. మానవులకు తమ దేహాదులందు అహంభావం కలిగియుండుట వలననే ఈ మూఢత్వం దాపరిస్తుంది. వారికి ఆత్మ ఒకటుందనే ధ్యాస లేకపోవుటయే దీనికి కారణం. మంచి ప్రవర్తనకిది అమూల్యమైన తరుణం. ఈ అవకాశాన్ని కోపతాపాలకు గురిచేసి వ్యర్థులు కావద్దు. జీవితమే ఒక సుఖదుఃఖపు బొంది. ఇందులో కష్టాలు రాకమానవు. పరిస్థితులను పరీక్షగా భావించి దృఢమైన ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొని విజయం సాధించాలి. దీనికి

తట్టుకోలేకపోతే విషయ వికార భూతాలు మిమ్ములను కట్టి పడవేస్తాయి.

కోపం సామాన్యమైనది కాదు. సంకల్ప మాత్రముగానైనాసరే దీనికి మనస్సులో చోటు ఇచ్చామా ఇది మనలను ఏదో ఒక క్షణంలో జీవన్ముక్తి ధామాన్ని చేరుకో నీయకుండా, కాలరాచి వేయకమానదు. కోపానికి మామూలు శిక్ష లభిస్తుందను కొనేరు సుమా? ఎంత వేగంగా ఇది ఇతరులను బాధిస్తుందో అంత వాడియైన శిక్ష అనుభవింపజేస్తుంది. కోప సంకల్పం రాగానే నీటిమీద గీత నిలువనట్లు వెంటనే మనస్సు మార్చుకోండి. లేక రాతిమీద గీతలుగా చేసే రాయి బ్రతుకే బ్రతకవలసి వస్తుంది. పొరపాట్లు చేసేవారిని మాటి మాటికి కోపగించక ముందు వారిని ఆ కోప మనే కూపము నుండి బయటకు తీసుకురండి. ఇతరులు నిన్ను కోప్పడడం ఇష్టం లేకపోతే మొదట నీలోని కోపాన్ని చంపుకో లేకపోతే భగవంతుని సన్నిధానంలో దోషిగా నిలబడాలి. ఇతరులను దుఃఖపెట్టేవారు దుఃఖిస్తూనే మరణించవలసి వస్తుంది

జాగ్రత్తగా ప్రవర్తించండి. దుష్ట సంకల్పానికి చోటు ఇస్తే కొరివితో తల గోక్కున్నట్లే. ఇప్పుడిది రామరాజ్యం కాదు క్రోధరాజ్యం. నేటి గృహస్తు కామక్రోధాలనే చక్రాలున్న బండికి అస్తవ్యస్తమను కోరికలనే కళ్ళెమును బిగించి చంచలములైన గుఱ్ఱాలను పూన్చి అతి శీఘ్రముగ వినాశమనే గోతిలోనికి దింపుతున్నాడు. మానవులను గట్టిగా కట్టి బంధించేవి పగ్గాలు కాదు. ఇనుప గొలుసులు అంతకన్నా కాదు. కామినీ కాంచనాల కాంక్షే మానవులను కదలకుండా కట్టిపడవేస్తుంది. స్వల్ప కోపం కూడా శిక్షార్హమేనని పెద్దలు చెప్పి యున్నారు. క్రోధం స్వల్పమైనా అల్ప మైనా దానికి తగిన అశాంతి మనం అనుభవిస్తూనే వుంటాము.

కావున స్వల్ప కోపానికి వశమై చేసే ప్రతి పనీ పాపశ్రేణికి చేరిపోతుందని మరువకండి. న్యాయం నొక్కి చెప్పుచున్నది. విషం ఒక్క బిందువైనా, కుండెడైనా విషమే అయినట్లు కోపం చిన్నదైనా పెద్దదయినా శిక్ష అనుభవించక తప్పదు. తన కోపమే తన శత్రువు. అహంకారము తల ఎత్తినచో ఆ నిముషములో ఆ పని తల్లక్రిం దులు కాకమానదు. నీలోని క్రోధమను సర్పమును పడగనెత్తనీయక అణచివేయుము. తస్మాత్ జాగ్రత్త కోపం మనిషియొక్క పుణ్యాన్ని నాశనం చేస్తుంది. OO

Possess the mother's heart and hero's will

మాతృహృదయము, ధీరుని దృఢనిశ్చయము కలిగి యుండుము.

సృష్టిలోని వింతలు - విశేషాలు

1. చంద్రునిలో గాలి లేదు, నీరు లేదు. అదొక నిశ్శబ్ద ప్రపంచం.
2. ఈ ప్రపంచమున ఉభయచర ప్రాణులలో (భూమిపైనను, నీటిపైనను సంచరించగలవి) 2,000 జాతులు కలవు. కప్పలు, మొసళ్ళు మొదలగునవి ఉభయచర ప్రాణులు.
3. దోమ విశ్రాంతి లేకుండగనే 500 మైళ్ళు ఏకధాటిగ పోగలదు.
4. ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి వద్ద భూమిలో (పురాశిల్ప శాఖవారు) త్రవ్వకములు జరిపి బౌద్ధుల ఆశ్రమములను నాలిగింటిని కనుగొనిరి. అవి దాదాపు 1500 సంవత్సరముల నాటివి అని శాస్త్రజ్ఞులు అంచనా వేసిరి.
5. డ్రెడ్జర్ అను యంత్రము పడవపై అమర్చబడియుండును. ఒక పెద్ద డ్రెడ్జర్ రోజుకు 15,000 టన్నుల మట్టిని సముద్రము నుండి తొలగించగలదు.
6. కలకత్తానందలి మురారి మోహన్ ఆదిత్య అను వ్యక్తి యొక్క ఎడమచేతి గోళ్ల పొడవు 70½ అంగుళములు. బొటనవ్రేలి గోరు పొడవు 15 అంగుళములు.
7. 1990 సంవత్సరము నాటికి ఆఫ్రికాలోకి జింబాబ్వే దేశములోని 'తమన్‌డే' పట్టణములో 68 ఏళ్ళ ఒక వ్యక్తికి 24 మంది భార్యలు, 189 మంది పిల్లలు కలరు. OO

One is the creator of one's own destiny.

ఎవరి గమ్యమునకు వారే కారణభూతులు.

శ్రీ మహాత్మాగాంధి

"అందరున్ను భగవంతుణ్ణి నమ్మండి–అని అరచి కేకలువేసిన ప్రయోజనము లేదు. కార్యశూరులు కావలెను"

ఎన్ని ఫిరంగులు ఉన్నప్పటికీ మృత్యుదేవతముందు అవి నిరుపయోగమే. మనలను కాపాడగలిగేది ఒక్క భగవంతుడు మాత్రమే.

గజేంద్రుని కథయందు ఆపన్నశరణ్యుడగు భగవంతుడు వచ్చి కరిరాజును మరణము వాతనుండి తప్పించెను భగవంతుని సహాయము లేనిదే బలవంతుల బలము నిరుపయోగమని ఈ కథ మనకు నీతి నేర్పుచున్నది. కనుక మీరు వెలుపలి వారి సహాయముపై ఆధారపడవలదు. మీ ఆత్మశక్తిపై ఆధారపడుడు. త్రికరణశుద్ధిగా మీరు భగవంతుని ప్రార్థించిన యెడల యట్టి బలము అందరికిని కలుగును.

మన చర్మచక్షువులతో చూచేది తరచు విభ్రాంతికరమైనది. కనుక అంతర్వీక్షణం చేస్తూ ఉండవలెను.

సర్వము భగవదిచ్ఛ ప్రకారమే జరుగుతుంటుందని ఆ భగవదిచ్ఛకు మానవుడు పూర్తిగా లొంగిపోక గత్యంతరము లేదు.

మహాసామ్రాజ్యాలే మంటగలిసిపోతున్నవి. సర్వప్రపంచాన్ని జయించదలచిన నాజీ నియంత హిట్లర్‌కు చివరకు ఏ గతి పట్టిందో మీకు తెలియదా?

మీరు సర్వస్వము కోల్పోయినను నిస్పృహ చెందవద్దు–ఇది కేవలము మానవ జీవితచక్ర పరిభ్రమణ ప్రభావమే అయి యున్నది.

జీవిత పరమావధియేమో ప్రజలు తెలిసికొనవలెను. మనలను సృష్టించినట్టి ఈశ్వరునికి సేవ చేయుటయే జీవిత పరమావధి. మన ఉచ్ఛ్వాస నిశ్వాసములు సైతము యెవ్వని అధీనమందున్నవో ఆతడు సృష్టించిన జగత్తుకు సేవ చేయుటయే జీవిత పరమావధి. ఇట్టి సేవ ప్రేమ చూపుటవల్లనే సాధ్యమగునుగాని ద్వేషమున సాధ్యముగాదు. ఈ పరమావధిని ప్రజలు మఱచి ఒండొరులతో పోరాడుకొనుచున్నారు.

"వంచనవల్ల చివరికి నష్టపడేది వంచకుడేగాని వంచితుడు కాడు. నా దీర్ఘానుభవమునుబట్టి నేను ఈ విషయం చెబుతున్నాను" కావున ఎవరికిని వంచన చేయరాదు.

వేదాంతభేరి శాశ్వత చందాదారులు
(Life Members)

వేదాంతభేరి మాసపత్రికకు నూతనముగ చేరిన శాశ్వత చందాదారుల పేర్లు :-

[illegible]


1. శ్రీ ఎ. వేణు గారు –గద్వాల
2. శ్రీ ఎ. రామకృష్ణారావు గారు – కర్నూలు
3. శ్రీ గ్రంథి బాపన్న గారు – కాకినాడ
4. శ్రీ జి. శ్రీనివాస్ గారు – సికింద్రాబాద్
5. శ్రీ వి.బి. పద్మారావు గారు – హైదరాబాద్
6. శ్రీ జి.ఆర్.కె. మూర్తి గారు – తిరుపతి
7. శ్రీ వేంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్ – హైదరాబాద్
8. శ్రీ జి. శ్యామల గారు – హైదరాబాద్
9. శ్రీ ఆర్. సత్యనారాయణ గారు – బొంబాయి
10. శ్రీ అమర సత్యనారాయణ గారు – రాజంపేట
11. శ్రీ ఎమ్. పార్వతి గారు – హైదరాబాద్
12. శ్రీ ఎ.సి. దశరథన్ గారు – మద్రాస్
13. శ్రీ బి. సుబ్రహ్మణ్యం గారు – సింగరాయకొండ
14. శ్రీ సత్సంగ సదనము – కిషన్‌దాస్‌పేట
15. శ్రీ ఎస్. నాగభూషణమ్ గారు – కరీంనగర్
16. శ్రీ కండే రాజన్న గారు – మంచిర్యాల

OO

Virtue is not hereditary.

సదాచారము వంశపారంపర్యముగ సంక్రమించునట్టి వస్తువు కాదు.

(ఎవరికి వారే తమ ప్రయత్నముచే దానిని సంపాదించుకొనవలెను.)



త్రినేత్ర వైద్యాలయము
భక్తకన్నప్ప ఉచిత కంటి ఆస్పత్రి
ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రిక

(ఈ క్రింది కార్యక్రమములన్నియు ఉదయము గం.8.30లకే ప్రారంభమై మధ్యాహ్నము 12 గంటల వరకు జరుగును.)

I 1) ప్రారంభ తేది : 28.4.1993

2) **ఆస్పత్రి భవన ప్రారంభకులు :** శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్నజీయరు స్వాములవారు, *సీతానగరం, విజయవాడ*

3) **దేవాలయ ప్రారంభకులు :** శ్రీ వ్యాసాశ్రమ వ్యాసపీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యానందగిరి స్వాములవారు– ఏర్పేడు

4) **జ్యోతిప్రజ్జ్వలనము :** శ్రీ శివచరణం బ్రహ్మచారి గారు, **అగరం, శ్రీనివాసాశ్రమ ఉత్తరాధికారి**

5) **ఎ. ముఖ్యఅతిథి :** శ్రీ కె. రోశయ్య గారు
బి.ఆపరేషన్ థియేటర్–1 ప్రారంభకులు– ఆర్థికశాఖామాత్యులు (ఆం.ప్ర)

6) ఆపరేషన్ థియేటర్–2 ప్రారంభకులు : శ్రీ కోనేరు రంగారావు గారు
దేవాదాయ శాఖామాత్యులు, (ఆం.ప్ర)

7) ఆస్పత్రి సింహద్వార ప్రారంభకులు : శ్రీ టి.జనార్థననాయుడు గారు I.A.S.
కలెక్టర్, చిత్తూరు జిల్లా

8) స్త్రీల వార్డు ప్రారంభకులు : శ్రీ జి. నారాయణ గారు
డైరెక్టరు, *Excel Industries*, బొంబాయి

9) పురుషుల వార్డు ప్రారంభకులు : శ్రీ మాగుంట సుబ్బరామిరెడ్డి గారు
పార్లమెంటు సభ్యులు, ఒంగోలు

10) పరీక్షా గది ప్రారంభకులు : శ్రీ కె. సత్యరాజా గారు
కమీషనరు, దేవాదాయ ధర్మాదాయశాఖ (ఆం.ప్ర)

11) వేచియుండు గది ప్రారంభకులు : శ్రీ కనుమూరి బాపిరాజు గారు
మాజీ మంత్రివర్యులు (ఆం.ప్ర)

12) ప్రత్యేక గది ప్రారంభకులు : శ్రీ టి.జి. వేంకటేశ్ గారు
మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ రాయలసీమ ఆల్కలీస్, కర్నూలు

13) స్టోరు గది ప్రారంభకులు : శ్రీ చదలవాడ కృష్ణమూర్తి గారు
గ్రూప్ థియేటర్స్ అధినేత, తిరుపతి

14) ఆస్పత్రిలో చిత్రపటముల ఆవిష్కరణ–

చిత్రపటము	ఆవిష్కరించువారు
a. శ్రీ విఘ్నేశ్వరుడు–	శ్రీ ఎస్.పి.వై. రెడ్డి గారు నంది పైపుల అధినేత, నంద్యాల
b. శ్రీ పరమేశ్వరుడు–	శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి గారు M.L.A. శ్రీ కాళహస్తి
c. శ్రీ కృష్ణుడు–	శ్రీ జి. రామారాయుడు గారు పారిశ్రామికవేత్త, గుంటూరు
d. శ్రీ రాముడు–	శ్రీ ఆత్మకూరు నాగభూషణం శెట్టి గారు మాజీ మున్సిపల్ ఛైర్మన్, నంద్యాల
e. శ్రీ శివపార్వతులు–	శ్రీ పి. మాధవరావు గారు మాజీ మున్సిపల్ ఛైర్మన్, శ్రీ కాళహస్తి
f. విశ్వరూపము–	శ్రీ శేషన్న చెన్నావార్ గారు వర్తక ప్రముఖులు, సికింద్రాబాద్

[illegible]

శ్రీ కల్లూరు రాధాకృష్ణయ్య గారు
పారిశ్రామికవేత్త, కల్లూరు

11. [illegible]

శ్రీ యోగయ్యనాయుడు గారు
పారిశ్రామికవేత్త, హైదరాబాద్

శ్రీ డి. సీతారామయ్య గారు
మాజీ టి.టి.డి. ఛైర్మన్, హైదరాబాద్

శ్రీ అంబికా కృష్ణ గారు
అంబికా దర్బార్‌బత్తి, ఏలూరు

శ్రీ పి. వేంకటేశ్వర్లు గారు, డైరెక్టర్,
కాకతీయ సిమెంట్స్, హైదరాబాద్

శ్రీ జి.ఎస్. రాజు గారు
సిరిస్ అధినేత, విజయవాడ

15. [illegible]

1) సభాధ్యక్షులు : [illegible], సిరీస్ అధినేత, విజయవాడ
2) స్వాగతము : [illegible], హైదరాబాద్
3) ప్రార్థన : [illegible]

శ్రీ అన్నమాచార్య భావనావాహిని, హైదరాబాద్

ముఖ్య అతిథి : శ్రీ [illegible], దేవాదాయ శాఖామాత్యులు
4) పరిచయ వాక్యములు : శ్రీ టి. [illegible] గారు, హైదరాబాద్
5) భగవద్గీతా పఠనము : భక్తబృందము
6) పుష్పమాలాలంకరణ : శ్రీ జి. శివయ్య గారు,
ప్రబోధానంద ప్రశాంతి నికేతన్ స్థాపకులు, హైదరాబాద్
ఎ) తొలిపలుకులు : శ్రీ పి. వేంకటేశ్వర్లు గారు
హైదరాబాదు, శ్రీ శుకబ్రహ్మాశ్రమ కమిటీ అధ్యక్షులు
7) నివేదిక : శ్రీ కె. ఈశ్వర్ గారు, శ్రీ స్వాములవారి సెక్రెటరీ
8) శ్రీ స్వామీజీల, ముఖ్య అతిథుల సందేశములు
9) మెమెంటోల బహూకరణ
10) పేదలకు నూతన వస్త్రదానము
11) వందన సమర్పణ : శ్రీ బి. శ్రవణ్‌కుమార్ గారు,
శ్రీ స్వామి విద్యాప్రకాశానంద సత్సంగ అధ్యక్షులు, హైదరాబాద్

సాయంకాలము 4 గంటల నుండి 7 గంటల

మహోత్సవ సందేశములు [illegible]

II 29.4.93న జరుగు [illegible] వార్షికోత్సవ సభ

[illegible] పాల్గొందురు

1) శ్రీ భక్తి రసానంద స్వాములవారు – శ్రీశైలం
2) శ్రీ మహేశానంద స్వాములవారు – నరసింహకొండ
3) శ్రీ మాతా శివచైతన్య గారు – కాకినాడ
4) శ్రీ రమణానంద బ్రహ్మచారి గారు – ముండూరు
5) శ్రీ రావుల సూర్యనారాయణమూర్తి గారు, M.A. D.Litt,
P.R.O., T.T.D. తిరుపతి
6) శ్రీ బ్రహ్మచారి గోపాల్ గారు ('సద్గురువాణి' సంపాదకులు) – తిరుపతి
7) శ్రీ సముద్రాల లక్ష్మణయ్య గారు సాహిత్య శిరోమణి – తిరుపతి
8) శ్రీ కామిశెట్టి శ్రీనివాసులు గారు– రికార్డింగ్ ప్రాజెక్ట్ ఆఫీసర్–టి.టి.డి.తిరుపతి

(ప్రత్యేక కార్యక్రమము– 28.4.93 రాత్రి 9 గంటలకు శ్రీ మామిడి సరస్వతి భాగవతారిణి (తెనాలి) గారిచే హరికథా కాలక్షేపము జరుగును.)

లైటింగ్ మరియు అలంకరణ సేవ చేయువారు
శ్రీ కోనా రాధాకృష్ణమూర్తి గారు, తెనాలి

[illegible] సదుపాయములు


శ్రీ వాసవీ వార్షిక మహాక్రతువు, శ్రీశైలక్షేత్ర నగర ఆలిండియా ఆర్యవైశ్య అన్నసత్ర సంఘం, శ్రీశైలంవారి అధ్వర్యమున గావింపబడును.

పందిర్ల అలంకరణ :
శ్రీ శ్రీలేఖ ట్రేడర్స్, [illegible]

గమనిక : 1000 రూపాయలకు [illegible]
ప్రత్యేక మెమెంటో [illegible]
[illegible]

OO





1) 'మదనపల్లి' పట్టణము నందు శ్రీ వాసుదేవానందస్వాములవారిచే నూతనముగ నిర్మింపబడిన శ్రీ శారదాశ్రమము యొక్క ప్రారంభోత్సవము ఏప్రిల్ 1, 2 తేదీలందు శ్రీ స్వాములవారి అధ్వర్యమున జరుపబడును.

2) ఏప్రిల్ 13వ తేదీ శ్రీ స్వాములవారి 80వ జన్మదినము. తత్సందర్భమున శ్రీకాళహస్తీశ్వర దేవస్థానమునందును, ఆశ్రమ పూజామందిరమునందును ప్రత్యేక పూజలు జరుపబడును. బీదలకు అన్నసమారాధన గావింపబడును.

3) 28.4.1993 తేదీయందు శ్రీ శుకబ్రహ్మాశ్రమమునందు నూతనముగ నెలకొల్పబడిన భక్తకన్నప్ప ఉచిత కంటి ఆసుపత్రి యొక్క ప్రారంభోత్సవము జరుగును. (వివరములు లోపలి పేజీలలో కలవు.)

4) 29.4.1993 తేదీయందు శ్రీ శుకబ్రహ్మాశ్రమము యొక్క 43వ వార్షికోత్సవము ఆశ్రమమునందు జరుగును. పెక్కురు మహనీయులు ఉపన్యసించెదరు.

5) భక్త కన్నప్ప ఉచిత కంటి ఆస్పత్రికి నూతనముగ విరాళములు నొసంగిన దాతల పేర్లు :

		రూ.
ఎ)	శ్రీ కె. సూర్యారావు గారు, బెంగుళూరు	11,116/-
బి)	శ్రీ కనుమూరి వేంకట శేషావతారం & సన్స్, కాకినాడ	11,116/-
సి)	శ్రీ ఎస్. చంద్రమోహన్ గారు, విజయవాడ	11,116/-
డి)	శ్రీ కర్నాటకమ్ వేంకటసుబ్బయ్యశెట్టి గారు, అనంతపురం	11,116/-

OO

Printed and Published by **Vemuri Balaram** for Sri Sukabrahma Ashram, Sri Kalahasti Printed at Swati Press Anil Estates Vijayawada
Editor : B. ESWAR